
అర్శనపెల్లి పెద్ది తరఫు ప్రచారంలో దళిత సంఘాల నాయకులు

## ఎమ్మెల్యే 'పెద్ది' గెలుపు తథ్యం

నల్లబెల్లి, నవంబర్ 9: బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు తథ్యమని దళిత విద్యావంతుల వేదిక అధ్యక్షుడు బట్టు సాంబయ్య అన్నారు. మండలంలోని అర్శనపెల్లిలో దళితకాలనీలో దళిత సంఘాల నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి ఎమ్మెల్యే పెద్ది ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఎక్కడా లేనివిధంగా నియోజకవర్గంలో దళితులకు దళితబంధు, పాడిగేదెల యూనిట్లు పంపిణీ మంజూరు చేశారని చెప్పారు. పెద్దికి దళితులు అండగా ఉండి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. దళిత నాయకులు పరికి నవీన్, పోడేటి సాగర్, బొమ్మకంటి అనిల్, బొట్ల శ్రీను, ఆకుల సాంబరావు పాల్గొన్నారు.

## మద్యం, గుడుంబా పట్టివేత

నర్సంపేట రూరల్, నవంబర్ 9: ఎన్నికల కోడ్ నేపథ్యంలో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఎ.మధుసూదన్, సీఐ పెండ్యాల దేవేందర్ ఆధ్వర్యంలో గురువారం లక్నె పల్లిలోని బెల్ట్‌షాపులపై దాడులు చేశారు. రెండు షాపుల్లో రూ.8,980 విలువైన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని, నిర్వాహకులైన నీలగిరి రాజేందర్, వంగ కోటిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కాగా, మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పొగుళ్లపల్లికి చెందిన భూక్య తిరుపతి, వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గ్యాంగ్యతండాకు చెందిన బానోత్ సురేశ్ బైక్‌లపై సారా తయారీకి ఉపయోగించే 50కిలోల బెల్లం, 2కిలోల పటికతోపాటు 15లీటర్ల గుడుంబా, డ్రై ఈస్ట్ పౌడర్‌ను ఎక్సైజ్ సీఐ నరేశ్‌రెడ్డి, ఎస్సై రాజేశ్వరి ఆధ్వర్యంలో పోలీసులు గురువారం పట్టుకున్నారు. కానిస్టేటుల్స్ సదానందం, లింగేశ్వర్, సురేందర్, రామ్మూర్తి, శివరాజ్, స్వర్ణలత, శ్రీను ఉన్నారు.

# సీఎం కేసీఆర్ పాలనలో జీపీలుగా తండాలు

- తండాలను అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం
- లంబాడీలను కించపరుస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి
- బీఆర్ఎస్ పార్టీకి ఎల్‌హెచ్‌పీఎస్ సంపూర్ణ మద్దతు
- ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా పూల్‌సింగ్‌నాయక్


సమావేశంలో మాట్లాడుతున్న ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పూల్‌సింగ్‌నాయక్, చిత్రంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసునాయక్

నర్సంపేట, నవంబర్ 9: బీఆర్ఎస్‌కు రాష్ట్ర వ్యాప్తంగా లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈమేరకు రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా పూల్‌సింగ్ నాయక్, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామి నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్ గురువారం నర్సంపేటలోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడం వల్ల మద్దతునిస్తున్నట్లు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి లంబాడీలను కించపరుస్తూ మాట్లాడుతున్నారని, లంబాడీ హక్కుల సంఘం నాయకుడు బెల్లయ్యనాయక్‌కు టికెట్ విషయంలో దుర్భాషలాడారని పేర్కొన్నారు. లంబాడీలు గుడుంబా పోసి, నోటు ఇస్తే ఓట్లు వేస్తారని చులకన మాట్లాడడం సరికాదన్నారు. లంబాడీలు కాంగ్రెస్‌కు తగిన బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. లంబాడీల హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి 26 ఏండ్లుగా ఎన్నో ఉద్యమాలు చేస్తున్నా గత కాంగ్రెస్ పాలకులు పట్టించుకోలేదన్నారు. కానీ తండాలను జీపీలుగా గుర్తించాలని, లంబాడీలకు రిజర్వేషన్ పెంచాలని డిమాండ్ చేయగా బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పరిష్కరించిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 500 జనాభా తండాలను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసిందని, ఫలితంగా 3,146 మంది గిరిజనులు సర్పంచ్‌లు అయ్యారని తెలిపారు. తండాల్లో సమస్యలను పరిష్కరించారని, ప్రధానంగా తండాలకు రోడ్లు నిర్మించారని పేర్కొన్నారు. గిరిజనులు సాగుచేస్తున్న పోడు భూములకు పట్టాలను ఇచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులకు పోడు భూములపై సంపూర్ణ హక్కులు కల్పించారన్నారు. ఈ భూముల్లో బావులు, బోర్ల నిర్మాణానికి, మోటార్లు బిగించేందుకు అవసరమైన కరెంట్ కనెక్షన్లు గిరివికాస్ పథకంలో ఇచ్చారని తెలిపారు. రైతుబంధు, రైతు బీమా, ఉచితంగా 24 గంటల కరెంట్ ఇచ్చారని పేర్కొన్నారు. మరిన్ని డిమాండ్లు పరిష్కరించుకునేందుకు రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. రూ.వెయ్యి కోట్లతో గిరిజన కార్పొరేషన్ ఏర్పాటు, మైదాన ప్రాంతాల్లో ఐటీడీఏ, గిరిజనబంధు వంటివి అమలు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ అధినాయకులతో చర్చలు చేశామని చెప్పారు. ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే తప్పనిసరిగా బీఆర్ఎస్‌కు మద్దతునివ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తామని చెప్పారు. నర్సంపేటలో గిరిజన తండాలను అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విజయానికి ప్రచారం చేస్తామని ప్రకటించారు. ఎల్‌హెచ్‌పీఎస్ ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్, జిల్లా అధ్యక్షుడు భూక్య జగన్‌నాయక్, రాష్ట్ర కార్యదర్శి బానోత్ సునీల్‌నాయక్, డివిజన్ అధ్యక్షుడు అజ్మీరా మేఘ్యానాయక్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు అజ్మీరా వెంకట్‌నాయక్, డివిజన్ యూత్ అధ్యక్షుడు దరావత్ సుభాష్‌నాయక్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలను నమ్మొద్దు

### నర్సంపేట బీఆర్ఎస్ అభ్యర్థి పెద్దిని గెలిపించాలి

### ఇంటింటా ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

నర్సంపేట, నవంబర్ 9: బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీ కిషన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, క్లస్టర్ ఇన్‌చార్జి నల్లా మనోహర్‌రెడ్డి నర్సంపేట పట్టణంలోని అన్ని వార్డుల్లో బీఆర్ఎస్ శ్రేణులు, కౌన్సిలర్లు, క్లస్టర్ ఇన్‌చార్జిలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి గ్యారెంటీ, వారెంటీ లేదని, ఆ పార్టీ నాయకుల మోసపూరిత హామీలను నమ్మొద్దన్నారు. వ్యవసాయానికి ఉచిత 24 గంటల కరెంట్ ఇవ్వొద్దంటున్నారని, మూడు గంటలే చాలంటున్నారని తెలిపారు. డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, కౌన్సిలర్ నాగిశెట్టి పద్మా ప్రసాద్, గంప సునీత, ఎండీ పాషా, రావుల సతీశ్ పాల్గొన్నారు.

### నర్సంపేట మండలంలో..

నర్సంపేట రూరల్: బీఆర్ఎస్ పార్టీ ప్రచారం మండల వ్యాప్తంగా జోరుగా కొనసాగుతోంది. గురువారం గురిజాలలో సర్పంచ్ గొడిశాల మమతా సదానందంగౌడ్, ఎంపీటీసీ బండారి శ్రీలతా రమేశ్, ఉప సర్పంచ్ మంచిక హరీశ్, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు అల్లి రవి,


నర్సంపేట రూరల్ : ముగ్ధుంపురంలో ఇంటింటా ప్రచారంలో ప్రజాప్రతినిధులు, నాయకులు

క్లస్టర్ ఇన్‌చార్జి మోటూరి రవి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. పత్రి కుమారస్వామి, అన్న కోమలా రాజమల్లు, రాజ్‌కుమార్, రాజు ఉన్నారు. ముగ్దుంపురంలో సర్పంచ్ పెండ్యాల జ్యోతి, బీఆర్ఎస్ బీసీ సెల్ సంఘం మండల అధ్యక్షుడు పెండ్యాల సదానందం, పార్టీ గ్రామ అధ్యక్షుడు చాపర్తి భిక్షపతి, పెండ్యాల ప్రభాకర్, అర్శనపెల్లి వెంకటేశ్వర్లు ప్రచారం చేశారు. మాదన్నపేటలో సర్పంచ్ మొలుగూరి చంద్రమౌళి, ఎంపీటీసీ ఊడ్గుల రాంబాబుగౌడ్, ఉప సర్పంచ్ నర్సయ్య, మాజీ సర్పంచ్ ఆకుతోట కుమారస్వామి, క్లస్టర్ ఇన్‌చార్జి కడారి కుమారస్వామి, నాగుర్లపల్లిలో మాజీ సర్పంచ్ గంగాడి తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు మచ్చిక నర్సయ్యగౌడ్, పార్టీ గ్రామ అధ్యక్షుడు పెరుమాండ్ల కట్టస్వామి, మచ్చిక రవితేజ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు.

### దుగ్గొండి మండలంలో..

నర్సంపేట: దుగ్గొండి మండలంలోని పలు గ్రామాల్లో


నర్సంపేట: సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్


గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆహర్నిశలు పాటుపడ్డారని తెలిపారు. మళ్లీ గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుకినే రాజేశ్వర్‌రావు, ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### కొత్తూరులో..

ఖానాపురం: మండలంలోని కొత్తూరులో గురువారం రైతుబంధు గ్రామ కోఆర్డినేటర్ జాటోత్ బాలునాయక్ ఆధ్వర్యంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపును కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ది నర్సంపేట నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలిపారని తెలిపారు. మరోసారి గెలిపిస్తే మిగతా అభివృద్ధి పనులు పూర్తిచేసి, ఆదర్శంగా నిలుపుతారని చెప్పారు. జాటోత్ సదర్‌లాల్, జేరిపోతుల వెంకటేశ్వర్లు, సామ్యేల్ పాల్గొన్నారు.


నర్సంపేటలో పదోవార్డులో ప్రచారం చేస్తున్న నాగిశెట్టి పద్మప్రసాద్


నర్సంపేట రూరల్ : గురిజాలలో ప్రచారంలో సర్పంచ్, ఉప సర్పంచ్, నాయకులు



నర్సంపేట: దుగ్గొండిలో ప్రచారంలో పార్టీ మండల అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు


ఖానాపురం: కొత్తూరులో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


వర్ధన్నపేట 20వ వార్డులో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం


వర్ధన్నపేట 10వ వార్డులో కౌన్సిలర్ గంప సునీత


11వ వార్డులో బీఆర్ఎస్‌లో చేరుతున్న స్థానికులు


నర్సంపేట రూరల్: మాదన్నపేటలో సర్పంచ్, ఎంపీటీసీ, నాయకులు